# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 23 ఫిబ్రవరి 2025 | ■ 10 పేజీలు




## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి రాష్ట్ర నేతలు

- నేడు ఆదిలాబాద్‌కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- రేపు నిర్మల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఉమ్మడి జిల్లాలో హోరెత్తుతున్న అభ్యర్థుల ప్రచారం

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం తుదిదశకు చేరుకుంది. ఆయా పార్టీల రాష్ట్ర నేతలు రా నుండటం ప్రచారపర్వాన్ని హీటెక్కిస్తోంది. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి శనివారం నిర్మల్ జిల్లాలో పర్యటించగా.. ఆదివారం ఆదిలాబాద్ జిల్లాకు విచ్చేయనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సోమవారం నిర్మల్‌కు రానున్నారు. ఉమ్మడి జిల్లా పట్టభద్రులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సభలో పాల్గొననున్నారు. మరోవైపు పట్టభద్రులు ఓటర్లు అధికంగా ఉండటంతో అభ్యర్థులు జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ప్రచారం హోరెత్తిస్తున్నారు.



## తేమ తాకట్లు.. పత్తి రైతు కుదేలు

# సీసీఐ.. అంతే..!

- మార్కెట్ యార్డులో ఆగని దళారుల దందా
- రైతుల పేరిట బయట పత్తి విక్రయాలు..
- వివిధ కారణాలతో పది రోజుల తర్వాత పత్తి కొనుగోళ్లను ప్రారంభించిన సీసీఐ అధికారులు..
- ప్రైవేటు వైపే పత్తి రైతుల మొగ్గు..
- సీసీఐ, మార్డు యార్డు అధికారుల పర్యవేక్షణ కరువు.
- ఇదే అదనుగా వ్యాపారులు అడ్డగోలుగా నిర్ణయం..
- పెట్టుబడి వచ్చేలా లేదని రైతుల ఆవేదన

ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో పత్తి విక్రయాల్లో దళారుల దందా కొనసాగుతూనే ఉంది. కొన్ని రోజులుగా దళారులు మాయాజాలం ప్రదర్శిస్తూ అమాయక రైతుల పేరిట వందల క్వింటాళ్ల పత్తిని సీసీఐకి విక్రయిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామాలు, మండల కేంద్రాల్లో రైతుల వద్ద నుంచి పం టను తక్కువ ధరకు కొని మద్దతు ధరతో సీసీఐకి విక్రయిస్తున్నారు. జిల్లాలోని నార్నూర్, ఇంద్రవెల్లి, ఇచ్చోడతో పాటు కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్, జైనూర్, మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలకు చెందిన దళారులు దందాకు పాల్పడుతున్నారు. రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు క్వింటాలుకు రూ.6500 వరకు కొనుగోలు చేసి సీసీఐకి క్వింటాలుకు రూ.7421 చొప్పున విక్రయిస్తు న్నారు. దళారులు భారీ వాహనాల్లో వంద క్వింటాళ్ల వరకు పత్తిని తీసుకువస్తుండడంతో అధికారులు కొనుగోలు చేయడం లేదు. వ్యాన్‌లు, ట్రాక్టర్‌లో పత్తిని తీసుకువస్తేనే కొనుగోలు చేస్తున్నారు. దీంతో దళారులు ఐచర్ వాహనాల్లో కాకుండా మినీ వాహనాల్లో పంటను తీసుకు వస్తున్నారు. మార్కెట్ యార్డుల్లో పంట విక్రయాల్లో తేమ, పత్తి నాణ్యత విషయంలో ధర తగ్గిస్తున్న సీసీఐ అధికారులు దళారులు విక్రయించే పంట విషయంలో చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తు న్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

7లో



10

## యూటర్న్ తీసుకున్న కోనేరు కోనప్ప

- సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కోనప్ప
- అభివృద్ధి పనుల పెండింగ్‌పై సీఎం దృష్టికి
- సమస్యల పరిష్కారానికి సీఎం హామీ ఇవ్వడంతో మనస్సు మార్చుకున్న కోనప్ప
- సీఎంను కలిసిన తర్వాత పార్టీలోనే కొనసాగేందుకు సిద్ధమైనట్లు సమాచారం

మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. శనివారం ఆయన ఉమ్మడి జిల్లా నుంచి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు. మహేశ్ కుమార్ గౌడ్, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి హైదరాబాద్‌లో సీఎంతో భేటీ అయ్యారు. సిర్పూర్ నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మంజూరు చేసిన నిధులు రద్దు చేయడం, స్వతంత్రంగానైనా పోటీ చేస్తానని కోనప్ప ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. ఒక దశలో కోనప్ప కాంగ్రెస్‌ను వీడుతారనే సంకేతాలు వెళ్లాయి. సీఎంను కలిసిన తర్వాత పార్టీలోనే కొనసాగేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

## ఇందిరమ్మ ఇళ్లకు జియో ఫెన్సింగ్

- సర్వే సందర్భంగా చూపిన స్థలంలోనే ఇంటిని నిర్మించాలి
- పాత ఇళ్లకు రంగులు వేసి చూపితే బిల్లులు రావు
- అలా చేస్తే ఇళ్ల మంజూరు రద్దవుతుంటున్న అధికారులు
- పారదర్శకంగా అమలు చేసేందుకు చర్యలు
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో మార్చి 8 తర్వాత ప్రక్రియ ప్రారంభం




5

## అండగా ఉంట అధైర్యపడొద్దు



10

- పెంబి మండలం రాయదారి గ్రామంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు
- సర్వం కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తాం
- బాధితులకు 10వేల ఆర్థిక సాయం
- అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా

పెంబి మండలంలోని రాయదారి గ్రామంలో ఇటీవల సంభవించిన విద్యుత్ ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.10 వేల చొప్పున 3కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. సర్వం కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానన్నారు. అన్ని విధాలుగా అందుకుంటామని భరోసా కల్పించారు. అనంతరం కోరుకుంటి తండా గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రత్యేక యాప్
- ఎమ్మెల్సీ ఎన్నికల విధుల పట్ల సిబ్బందికి అవగాహన ఉండాలి
- ఎన్నికల అధికారులకు విధులపై సూచనలు
- నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్



## ఆసిఫాబాద్‌లో ప్రొటోకాల్ రగడ.. అలిగిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి

సంత్ సేవలాల్ జయంతి వేడుకల్లో ఘటన

# ఎన్నికల నిర్వహణలో శిక్షణ ముఖ్యమైనది

## జిల్లా ఎన్నికల అధికారి, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**
మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడంలో అధికారులు, సిబ్బంది పొందుతున్న శిక్షణ ముఖ్యమైనదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడంలో అధికారులు, సిబ్బందికి ఇస్తున్న ముఖ్యమైనదని అన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తూ.చా. తప్పకుండా పాటించి ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ ఒక రోజు ముందు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని తెలిపారు. జిల్లాలో పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుల ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రానికి 300 మీటర్ల వ్యాసార్థం పరిధిలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించి ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలు ఉండకూడదని తెలిపారు. పోలింగ్ సమయంలో బ్యాలెట్ బ్యాక్సో ఉన్న స్లిప్పులు, రిజిస్టర్లో నమోదు చేసిన వివరాలలో ఎలాంటి బేధాలు ఉండకూడదని, ఓటర్లు, రిజిస్టర్లు, సంతకాలు, పరికరాల ఇతర అన్ని అంశాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ సమయంలో ఓటర్ల గోప్యతకు ప్రాముఖ్యత ఇవ్వాలని, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికలలో పోలింగ్ శాతం పెంపొందించాలని, ఎన్నికల ప్రక్రియపై పి.ఓ.లు, ఎ.పి.ఓ.లకు మాన్యువల్ అందించడం జరుగుతుందని, ఈ మాన్యువల్ ప్రకారంగా ఎన్నికల నిబంధనలను పాటించాలన్నారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 4 గంటలవరకు జరుగునున్న పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సను పోలింగ్ కేంద్రం నుండి స్ట్రాంగ్ రూమ్కు, అక్కడి నుండి కరీంనగర్కు తరలించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలవుతున్న సందర్భంగా ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించిన ట్లయితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ క్రింద చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## పట్టుదలతో చదివి
# ఉద్యోగాలు సాధించాం



**జన్నారం, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**
ఎన్నో కష్టాలను ఎదుర్కొని పట్టుదలతో చదువుకొని ఉద్యోగాలు సాధించామని శిక్షణ ఎస్సైలు అన్నారు. 2023 బ్యాచ్‌కు చెందిన బాసర, కాళేశ్వరం జోన్ల పరిధిలో గల 55 మంది శిక్షణ ఎస్సైలు 80 రో జుల శిక్షణలో భాగంగా గుడిపేట 13 బెటాలియన్ కమాండెంట్ వెంక టరాములు ఆధ్వర్యంలో 55 మంది శిక్షణ ఎస్సైలు ఒక్క రోజు పాటు జన్నారం పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఇందులో 18 మంది మహిళలు, 37 మంది పురుషులున్నారు. శిక్షణ ఎస్సైలకు స్థానిక ఎస్సై గుండేటి రాజవర్ధన్ ఎస్సై విధి విధా నాలతో పాటు రకరకాల సమస్యల పరిష్కారాల కోసం స్టేషన్లకు వచ్చిన వారితో ఎలా ఉండాలి అనే అంశాలను వివరించారు. పోలీసు ఉద్యోగం అంటేనే కత్తి మీద సాములాంటిదని, అలాంటి ఉద్యోగాన్ని ఎంచుకొని అన్ని పరీక్షల్లో చాకచక్యంగా నెగ్గి ఉద్యోగం సాధించి శిక్షణ పొంది మరో పదిరోజుల్లో పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు స్వీకరించనున్నారు. పోలీసులంటే ప్రజలతో మమేకమై పని చేయాలని ఎస్ఐ రాజవర్ధన్ సూచించారు.

---

# రైతులకు వడ్ల బోనస్ వెంటనే చెల్లించాలి



**దండేపల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. శనివారం దండేపల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ అతితక్కువ సమయంలో కాంగ్రెస్ ప్రజల ఆగ్రహానికి గురైందన్నారు రైతులకు పండించిన ధాన్యానికి గిట్టుబాటు చెల్లించడంలో విఫలం అయిందన్నారు రైతు పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు రుణ మాఫీ బోనస్ చెల్లిపులో రైతులను నట్టేటా ముంచిందన్నారు. అనంతరం ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. అక్కడకు పోలీసులు చేరుకొని రాస్తారోకో విరమించాలని కోరారు. పోలీసులు నచ్చచెప్పినప్పటికి ఆందోళన విరమిచక పోవడంతో పోలీసు బలవంతంగా లాగడంతో పోలీసులతో వాగ్వాదానికిదిగారు. చివరకు ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బంది కలుగు తుందని పోలీసులు కోరడంతో రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి విజిత్ రావు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్తిని
# గెల్పించాలని ప్రచారం

**కుభీర్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**
27 వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్తులను గెల్పించాలని శనివారం మండల కేంద్రమైన కుబీర్‌లో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు జావీద్ ఖాన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సతీష్‌తో పాటు కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. నిర్మల్ జిల్లా లోనే పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్తిని భారీ మెజార్టీ తో గెల్పించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలో పక్కాగా అమలు చేసేలా కృషి చేస్తుందని అన్నారు. దీంతో ఎమ్మెల్సి అభ్యర్తిని గెల్పించుకుంటే మరింతగా అభివృది పరిచ్చేలా చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లవకుశ్ జావీద్ ఖాన్ సతీష్ కార్యకర్తలు ఉన్నారు.



---



## అన్నా అని పిలిస్తే చాలు..
# అండగా నిలబడతా

**ఇచ్చోడ, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**
అన్నా అని పిలిస్తే అండగా నిలబడతా అని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని పట్నపూర్ గ్రామంలో చైతన్య యూత్ నిర్వహించిన వాలీబాల్ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. యువకులతో కలిసి కాసేపు వాలీబాల్ ఆడి ఆకట్టుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను చైతన్య యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి పట్నాపూర్ గ్రామంలో వాలీబాల్ పోటీలు నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఆటల పోటీల వరకే గెలుపోటములు ఉండాలని, అనంతరం అందరూ కలిసికట్టుగా ఉండాలని కోరారు. అన్నా అని పిలిస్తే అండగా నిలబడతా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ స్వామి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుగుణ శంకర్, ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

---

## విద్యుత్ వినియోగదారుల సమస్యలను
# సత్వరం పరిష్కరించాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**
విద్యుత్ వినియోగదారుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో విద్యుత్, మున్సిపల్, వైద్య, మిషన్ భగీరథ, ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మెడికల్ కాలేజీ, రిమ్స్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ఉట్నూర్ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలోని రిపేర్ చేయించి ఆటోమెటిక్‌గా స్టార్ట్ అయ్యేలా తగిన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు మిషన్ భగీరథ, వాటర్ గ్రిడ్ అధికారులతో మాట్లాడుతూ ఇచ్చోడ, బజార్హత్నూర్, గుడిహత్నూర్, ఆదిలాబాద్ రురల్, ఇంద్రవెల్లి, సిరికొండ, ఉట్నూర్ ఏరియాలు రెడ్ జోన్లో వున్నాయి. ఇక్కడ నివసించే కోలామ్స్, గోండ్స్, ఆదివాసీలకు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తెలుకోవాలన్నారు. కరెంటు అధికారులతో ఆదిలాబాద్ రురల్, ఇచ్చోడ డబుల్ డెడికేటెడ్ లైన్ త్వరగా కంప్లీట్ చేయాలన్నారు. ఇప్పటికే బజార్హత్నూర్ లోని భూతాయి-కే లో ఏడు డ్యామేజ్ పోలీస్ కంప్లీట్ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఇచ్చోడ ఉపకేంద్రంలో ప్రత్యేకంగా ఛార్జ్ చేసి ఇండస్ట్రియల్ ఫీడెర్ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రిజర్వు ఫారెస్ట్ , టైగర్ రిజర్వు ఫారెస్ట్ ఏరియా లో హౌస్ హెూల్స్, అగ్రికల్చరల్ సప్లై రిలీజ్ చేయడానికి హాబిటేషన్ల ను గుర్తించి సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకొని విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. బజార్హత్నూర్ గోవిందపూర్ హాబిటేషన్, ఇంద్రవెల్లిలో గాటిపల్లి, భీంపూర్, చమన్గుడ, వాయిపేట్, గుమ్మ-కే, జండగూడ, బుర్సిగుట్ట, ఉట్నూర్ లో సోనేరాగూడ, ఘనపూర్ కొలాంగూడ,చెరుగుద, ధర్మాజిపేట్, ఎర్రగుట్ట, ఒంటిమిట్ట,హీరాపూర్-జె.నార్నూర్‌లో కైలాష్ నగర్, రజోబా తండా, భీంపూర్‌లో గోవిందపూర్ తండా, ఆదిలాబాద్ రూరల్‌లో మంగ్లీ, బుర్కి, పోతగూడ ప్రజలు ఆఫ్ గ్రిడ్ కాకుండా ఆన్ గ్రిడ్ సప్లై ఆరెంజ్ చేయాలని సూచించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో ఇంద్రవెల్లి పవర్ ట్రాన్స్ఫర్మర్స్ ఉట్నూర్, నేరడిగొండలో 3.15ను బోథ్‌లో 5ఛార్జ్ చేయడం జరిగిందని, దస్నాపూర్‌లో 5ను 23న ఛార్జ్ చేస్తున్నమని తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో 82 ఛార్జ్ చేయడం జరిగిందని, ఇంకా 188 ఎస్టిమేట్స్ మంజూరు అయ్యాయి. వచ్చే మర్చి 15 లోగా పనులు పూర్తి చేయాలనీ ఆదేశించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ భాగంగా ఆల్టర్నేట్ సప్లై కోసం విద్యుత్ ఉప కేంద్రాల మధ్య ఇంటెర్లింకింగ్ లైన్ల పనులు 6 చోట్ల మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు.
సమ్మర్ యాక్షన్ ప్లాన్ భాగంగా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని, అంతరాయాలు తగ్గించాలన్నారు. ఫెయిల్ (పాడైన) ఐన నియంత్రికల్ని వెంటనె మార్చాలన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్.ఈ. చౌహన్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, మున్సిపల్ కమీషనర్ రాజు, మిషన్ భగీరథ, వాటర్ గ్రిడ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, తదితర అంశాలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మొత్తం 46 ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 19 వేల 107 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోబోతున్నట్లు తెలిపారు. ఇందులో 17 వేల 141 మంది పట్టభద్రులు, 1966 మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు 149 పోస్టల్ బ్యాలెట్ లు వచ్చినట్లు తెలిపారు. పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఎన్నికల సామాగ్రిని ఈనెల 26వ తేదీన ఎన్నికల అధికారులకు అప్పగిస్తామన్నారు. రేపటి నుంచి 26వ తేదీ వరకు ఓటరు గుర్తింపు స్లిప్పులను పంపిణీ చేస్తామన్నారు. ఓటరు ఓటు వినియోగం పై అవగాహన పెంపొందించడానికి ఆర్డీఓ కార్యాలయంలో 24, 25వ తేదీల్లో అవగాహన కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు మాస్టర్ ట్రైనర్లచే రెండు సార్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. అనంతరం పౌరసరఫరాల శాఖ పై కలెక్టర్ మట్లాడుతూ, జిల్లాలో ప్రత్యేకంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై యాప్‌ను తయారు చేసినట్లు తెలిపారు. సమయానికి సీఎంఆర్ బియ్యాన్ని అందివ్వని 8 మంది రైస్ మిల్లర్లను గుర్తించి, రెవెన్యూ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పరిహారం చెల్లించని మిల్లర్ల నుంచి దాదాపు 30 ఎకరాల భూమిని, ఇతర ఆస్తులపై రెవెన్యూ రికవరీ చట్టం ప్రయోగించి బ్లాక్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో బియ్యం అక్రమ రవాణా జరగకుండా అంతరాష్ట్ర చెక్ పోస్టల వద్ద పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేశామన్నారు.

జిల్లాలో ప్రత్యేకంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలుపరుస్తున్న బాలశక్తి కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 20 వేల మంది విద్యార్థులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య కార్డులను రూపొందించినట్లు తెలిపారు. నిర్మల్ ఉత్సవాల విజయవంతంలో కీలక పాత్ర పోషించిన పౌర సంబంధాల అధికారిని, ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.



## ఫ్లెక్సీలో ఫొటో లేదని అలిగిన ఎమ్మెల్యే

## వేడుకల మధ్య నుంచి వెళ్లిపోయిన కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ సమీపంలో శనివారం నిర్వహించిన అధికారిక సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ప్రొటోకాల్ వివాదం నెలకొంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో తనకు తగిన గౌరవం ఇవ్వలేదని నిర్వహణ కమిటీ సభ్యులపై ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఫైర్ అయ్యారు. ప్రొటోకాల్ ప్రకారం అన్ని ఫ్లెక్సీలలో అందరి ఫొటోలు పెట్టాలి కానీ బయట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో తన ఫొటో పెట్టలేదని ఆమె అసహనం వ్యక్తం చేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. కాసేపటి తర్వాత నిర్వహణ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి నచ్చజెప్పి ఎమ్మెల్యేను తిరిగి సమావేశానికి తీసుకొచ్చారు.

## హోటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ హోటళ్ళలో తింటున్నారా అయితే జాగ్రత్త. మీరేం తింటున్నారో తెలిస్తే షాక్ అవుతారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని పలు హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. స్థానిక కాకతీయ, శ్రీసాయి హెూటల్, మైఫిల్ హోటళ్లలో తనిఖీలు చేశారు. మైఫిల్ హోటల్‌లో నిలువ ఉంచిన మాంసం, చికెన్, పలు తినుబండారాలు బయటపడటంతో హోటల్ యజమానికి అధికారులు నోటీసులు జారీ చేశారు.

## డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ సర్టిఫికెట్ కోర్సు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

అదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ మరియు కామర్స్ డిగ్రీ కళాశాలలో శనివారం ఆంగ్ల విభాగం తరపున 30 రోజుల నూతన సర్టిఫికెట్ కోర్సు కమ్యూనికేషన్ స్కిల్స్ అనే అంశంపై ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ రఘు గణపతి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ఆంగ్ల భాషలో కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన పెంచుకోవాలని మరియు ఈ కోర్స్ ద్వారా ఉపాధి అవకాశాలు సంపాదించుకోవాలని ఆయన సూచించారు.



## ఇష్టపడి చదివితే భవిష్యత్



**దండేపల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

ప్రాథమిక స్థాయి నుండి కష్టపడి చదివితే భవిష్యత్తులో తేలికగా ప్రతి విషయాన్ని అర్థం చేసుకోగలుగుతారని జిల్లా సెక్టోరియల్ అధికారులు చౌదరి సత్యనారాయణమూర్తి, మండల విద్యాధికారి చిన్నయ్య పేర్కొన్నారు. శనివారం, ద్వారక వెలుగునూర్‌లో జరిగిన కాంప్లెక్స్ స్థాయి ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటినుంచే అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు ఆ దిశగా విష్ చేయాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, చిన్న నరసయ్య, ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**దస్తూరాబాద్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం మున్యాల్ గ్రామానికి చెందిన మామిడి రవి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొన్నా ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వేడ్మ బొజ్జు పటేల్ వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి, తనవంతుగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బాధితులకు అండగా ఉంటామన్నారు. ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యేకు రవి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులున్నారు.





## డిగ్రీ కళాశాలలో ఆర్థిక వ్యవస్థపై అవగాహన

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విస్తృత ఉపన్యాసం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అర్థశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ ముంతాజ్ బేగం 'ప్రస్తుత పరిస్థితుల్లో అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ' అనే అంశం మీద ప్రపంచంలోని ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రాముఖ్యత, భారతదేశంలో ఎగుమతులు, దిగుమతులు ఆర్థిక వ్యవస్థపై ప్రభావం గురించి వివరించడం జరిగింది.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**మంచిర్యాల, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో టీఎన్జీవో ముందుంటుందని కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ అన్నారు. శనివారం మంచిర్యాలలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం, పీఆర్సీ అమలు, 317 జీఓ బాధితుల సమస్యలు, పెండింగ్ డీఏలు, బిల్లుల విడుదలకై సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ సబ్ కమిటీ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. సమావేశంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి పాల్గొన్నారు.



## పోడు రైతుల పొట్టకొడుతున్న అటవీ అధికారులు

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**బెజ్జూర్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

గత 40 ఏళ్లుగా పోడు భూములు సాగు చేసుకుంటున్నా లేనిది నేడు రైతులను అటవీ అధికారులు ఎందుకు ముప్పు తిప్పలు పెడుతున్నారని, పోడు భూముల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాపన్నపేట గ్రామంలో రైతులు గత 40 ఏళ్ల నుంచి పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటే అటవీ అధికారులు ఆ భూముల్లో మొక్కలు నాటేందుకు ప్రయత్నించడం సరికాదని అన్నారు. గతంలో ఉన్న భూములే తప్ప రైతులు కొత్తగా సాగు చేయడం లేదని అన్నారు. అటవీ చట్టాలకు తాము వ్యతిరేకులం కాదని, అడవికి, వన్యప్రాణులకు ఎలాంటి హాని తలపెట్టకుండా ఫారెస్ట్ చట్టాలను గౌరవిస్తామన్నారు. పోడు భూముల జోలికి వస్తే మాత్రం ఆందోళన కార్యక్రమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అదే విధంగా మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు ఆక్రమించి భవన నిర్మాణాలు చేస్తున్నా రెవెన్యూ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వారిపై కలెక్టర్ ఇతర అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అదే విధంగా సిర్పూర్ లో వలసవాదుల కాలంలో ఈ ప్రాంతం పూర్తిగా అన్యాయానికి గురైందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూస సారయ్య, దుర్గం తిరుపతి, నీకాడి మోహన్, సూర్ల ఇస్తారి, బాబా పాల్గొన్నారు.



### ఎమ్మెల్సీ ఎన్నికల విధుల పట్ల

# సిబ్బందికి అవగాహన ఉండాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులంతా తమ విధుల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించబోవు అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. మాస్టర్ ట్రైనర్లు అధికారులకు ఎన్నికల ముందు, ఎన్నికల సమయంలో, ఎన్నికల తర్వాత నిర్వహించవలసిన విధులపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. పోలింగ్ ప్రక్రియకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు, అన్ని రకాల ఫారములతో నమూనా ఓటింగ్ ప్రక్రియను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని 46 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్, వీల్ చైర్లు, మరుగుదొడ్లు, విద్యుత్, తదితర వసతులు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలన్నారు. ఎన్నికల రోజు ముందు, ఉదయమే ఎన్నికల విధులు నిర్వహించు అధికారులు పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియానికి చేరుకొని తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రిని తీసుకొని, తమకు ఇచ్చిన సామాగ్రిని ఒకటికి రెండుసార్లు సరి చేసుకోవాలి అన్నారు. తమకు అందజేసిన ఎన్నికల పేపర్ సామాగ్రిలో ముద్రణ లోపం ఉన్నా, చిరిగిపోయినట్లు ఉన్న వాటిని తిరిగి వెనక్కి ఇచ్చి, వేరే సామాగ్రిని తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాల పోస్టర్లు, ఓటర్లకు అవగాహన కల్పించేలా పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 14 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని ఓటరు ఓటు వేయడానికి తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ గుర్తింపు కార్డులోని చివరి 4 అంకెలను సంబంధిత ఫారాలలో అధికారులు నమోదు చేయాలన్నారు. మొదటగా ఓటరు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించగానే ఓటరు వివరాలను సరిపోల్చి, ఎడమచేతి చూపుడు వేలుకు సిరాను పూయాలన్నారు. దివ్యాంగ ఓటర్లకు సంబంధించి, 18 సంవత్సరాల నిండిన వారిని సహాయకులుగా ఓటు వేయడానికి అనుమతించాలన్నారు. వీరికి సాధారణానికి భిన్నంగా కుడి చేతి చూపుడు వేలుకి సిరాను రాయలన్నారు. వీరి నుంచి సంబంధిత ధృవీకరణను తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రారంభం కాగానే ప్రతి రెండు గంటలకు ఒకసారి నమోదైన ఓటింగ్ వివరాలను పైఅధికారులకు అందజేయాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సామాగ్రిని జాగ్రత్తగా నిర్దేశిత ప్రదేశాలకు చేర్చాలన్నారు. అధికారులు తమ ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి, ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్ లు నివృత్తి చేశారు. ఈ శిక్షణ సమావేశంలో మాస్టర్ ట్రెయినర్లు రవి, లింబాద్రిలు, ఎన్నికల విధుల్లో పాల్గొనబోవు అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాకు చేరుకున్న ఎమ్మెల్సీ ఎన్నికల సామగ్రి





- రక్షణ చర్యల మధ్య సామగ్రి కలెక్టరేట్‌కు తరలింపు
- జిల్లాకు చేరిన బ్యాలెట్ బ్యాక్స్‌లు, పేపర్లు, మెటల్ సీల్స్, ఫర్నీచర్, ఇంకు బాటిళ్లు, సీలింగ్ వాక్స్..
- పరిశీలించిన ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్‌దీపక్

**మంచిర్యాల, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సంబంధిత సామాగ్రి జిల్లాకు చేరుకుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాకు చేరుకున్న ఎన్నికల సామాగ్రిని జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో రక్షణ చర్యల మధ్య భద్రపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఛాలెంజ్ ఓట్ల పేపర్లు, ఫారాలు 7బి, 14, 14ఎ, 15, బ్యాలెట్ పేపర్ అకౌంట్ ఫారం -16, బ్యాలెట్ బ్యాక్సు, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ అధికారులు, పోలింగ్ ఏజెంట్లకు అందించే గుర్తింపు కార్డులు, బ్యాలెట్ పేపర్స్ కౌంటర్ ఫైల్స్, పేపర్ సీల్స్, మెటల్ సీల్స్, ఫర్నీచర్, ఇంకు బాటిళ్లు, సీలింగ్ వాక్స్, గన్నీ సంచులతో పాటు ఇతర ఎన్నికల సంబంధిత సామాగ్రి జిల్లాకు చేరుకుందని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు, సిబ్బందికి పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, వివిధ మండలాల తహశిల్దార్లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కె.వై.ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి రద్దు : ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి వచ్చే సోమవారం 24 వ తేదిన ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. పట్ట భద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల సందర్భంగా జిల్లా అధికారులు ఎన్నికల విధులు నిర్వహించడం, ఎన్నికల పై శిక్షణా తరగతులు ఇవ్వనున్నందున సోమవారం నిర్వహించే ప్రజా వాణిని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు దీనిని గమనించి కలెక్టరేట్ కు రాకూడదని కోరారు.

## నిర్మల్ జిల్లా విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శిగా సాగర్



**నిర్మల్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బైంసా పట్టణానికి చెందిన అమ్ముల సాగర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల హనుమాన్లు తెలిపారు నిర్మల్ జిల్లాలోని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కుటుంబ సభ్యుల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అమ్ముల సాగర్‌ను పలువురు అభినందించారు.

# మై భారత్ ద్వారా పరిశ్రమల స్థాపన



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

జిల్లా యువజన కమిటీ కోసం మై భారత్ పోర్టల్‌లో ఎక్స్‌పీరియన్షియల్ లెర్నింగ్ ప్రోగ్రాం సమన్వయం కోసం జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని కలెక్టర్ రాజర్షి షా అధ్యక్షతన శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా యువజన అధికారి సుశీల్, సంబంధిత కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యువజన అధికారి, భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల శాఖ, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ యువతకు మై భారత్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ప్రభుత్వం, పరిశ్రమలు మొదలైన వాటి గురించి ఆచరణాత్మక జ్ఞానాన్ని అందించడానికి ఎక్స్‌పీరియన్షియల్ లెర్నింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిందని తెలియజేశారు. మార్గదర్శకాల ప్రకారం అనుభవపూర్వక అభ్యాస కార్యక్రమంతో సమన్వయం చేయడానికి వివిధ వాటాదారులతో జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, పై విషయాలను దృష్టిలో ఉంచుకుని, 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులలో లబ్దిదారులను గుర్తించేందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కింది అధికారులతో జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేసి నియమించడం జరిగిందనీ, ఇందులో జిల్లా యువజన అధికారి, ఆదిలాబాద్ సభ్య కార్యదర్శి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యాన అధికారి, జనరల్ మేనేజర్ డైరెక్టర్, నాబార్డ్ డీడీఎం, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్, డైరెక్టర్ కేవీకే, ఇంటర్మీడియేట్ అధికారులు సభ్యులుగా ఉంటారని, మై భారత్ ప్లాట్‌ఫారంలో సంభావ్య వాటాదారులను గుర్తించడం, బోర్డింగ్ చేయడం, ప్రతిపాదిత గురించి చర్చించడం, ఆమోదించడం కోసం పై కమిటీ బాధ్యత వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత కు అద్భుతమైన అవకాశమన్నారు. మేరా యువ భారత్ (ఎంవై భారత్) పోర్టల్‌లో యువత నమోదు చేసుకోవాలని, పోస్ట్ చేసిన తేదీ: 21 డిసెంబర్ 2023 ఢిల్లీ ద్వారా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 అక్టోబర్ 31న న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో దేశంలోని యువత కోసం 'మేరా యువ భారత్ (నా భారత్)' వేదికను ప్రారంభించారన్నారు. యువత అభివృద్ధి, యువత నేతృత్వంలోని అభివృద్ధికి ఇది కీలకమైన, సాంకేతికత ఆధారిత వేదికగా భావించబడిందన్నారు. యువత తమ ఆకాంక్షలను సాకారం చేసుకోవడంలో వారికి సాధికారత కల్పించడానికి సమాన అవకాశాలను అందించడం, "వికసిత్ భారత్" సృష్టికి దోహదపడటం దీని ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, సుశీల్, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ



**ముథోల్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండలం బ్రహ్మన్గావ్ గ్రామంలోని హైందవి పాఠశాలలో శనివారం గురుకుల ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్ లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి గురుకులాల్లో సీటును సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ సభ్యులు రామ్ రెడ్డి, అవధూత్ పటేల్, ప్రిన్సిపల్ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ యోగేష్ పాటిల్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కాంగ్రెస్ మహిళా

# నాయకుల నియామకం

**నిర్మల్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్‌లో డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు శనివారం జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దుర్గ భవాని నూతన జిల్లా కార్యవర్గాన్ని నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్, అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ పట్టభద్రుల సిట్టింగ్ స్థానం మళ్లీ కైవసం చేసుకుందామన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు.



# ఇందిరమ్మ ఇళ్లకు జియో ఫెన్సింగ్

**సర్వే సందర్భంగా చూపిన స్థలంలోనే ఇంటిని నిర్మించాలి - పాత ఇళ్లను చూపితే బిల్లులు రావు**




**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

పాత ఇళ్ల పేరిట బిల్లులు తీసు కోవడం, ఇళ్లు నిర్మించకున్నా నిర్మించినట్లు బిల్లులు తీసుకోవడం వంటి అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు జియో ఫెన్సింగ్ చేయాలని నిర్ణయించింది. ఈసారి ఇందిరమ్మ ఇళ్లలో అక్రమాలు జరిగినట్లు తేలితే ప్రధానమంత్రి ఆవాస్ యోజన నిధులు ఇవ్వమని కేంద్ర ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో అక్రమాలకు అవకాశం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం జియో ఫెన్సింగ్ విధానం అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. దీని కోసం కృతిమ మేధ (ఏఐ) సాయంతో ప్రత్యేక యాప్‌ను అభివృద్ధి చేశారు. ఇంది రమ్మ ఇళ్లతో దీన్ని అమల్లోకి తేనున్నారు. 2013లో రాష్ట్రంలో జియో ట్యాగింగ్ విధానాన్ని అమలు చేయడానికి అప్పటి ప్రభుత్వం ప్రతిపాదించినా అమలు కాలేదు. పేద, మధ్య తరగతి ప్రజల కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని తీసుక వచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004 నుంచి 2014 వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేసింది. సొంత స్థలాలు లేని వాళ్లకు కొన్ని గ్రామాల్లో ఇందిర మ్మ కాలనీలను నిర్మించగా, స్థలాలు ఉన్న వారికి నేరుగా ఇల్లు మంజూరు చేసింది. ఈ ఇళ్ల పథకంలో అప్పట్లో పలు అక్రమాలు జరిగాయి. ఇళ్లు నిర్మించకు న్నా నిర్మించినట్లు, పాత ఇళ్ల పేరిట బిల్లులు తీసుకోవడం వంటి తప్పిదాలు జరిగాయి.

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధి కారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ఇందిరమ్మ ఇళ్ల అవకతవకలపై విచారణ చేపట్టింది. కానీ ఎలాంటి చర్యలకు ఉపక్రమించ లేదు. ఈ పథకానికి బదులు డబుల్ బెడ్ రూముల ఇళ్ల పథకాన్ని తీసుకు వచ్చింది. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5.07 లక్షలు, మౌలిక వసతుల కు లక్షా 25 వేలు మంజూరు చేసింది. కానీ అనుకున్న లక్ష్యం నెరవేరలేదు. ఆ డబ్బుతో ఇళ్లు నిర్మించలేక కాం ట్రాక్టర్లు చేతులెత్తేశారు. జిల్లాలో కేవలం కొన్ని ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. గడిచిన పదేళ్లలో అనేక మందికి ఇళ్లు దక్కలేదు. ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించింది. మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించింది. ఆ పనులు ఆరంభం కానున్నాయి. మిగతా గ్రామాల్లో దశల వారీగా ఇళ్లు మంజూరు చేయనున్నారు. ఇళ్ల నిర్మాణాల్లో ఎమ్మెల్యేలదే కీలక పాత్ర. వాళ్లు తయారు చేసిన జాబితాలకే ఇన్‌చార్జ్ మంత్రి ఆమోదం తెలపనున్నారు.

**చూపిన స్థంలోనే ఇల్లు నిర్మించాలి..**

మొదటి విడతలో సొంతంగా ఇంటి స్థలం ఉన్న వారికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇటీవల సర్వేచేసిన అధికారులు సొంత స్థలం ఉన్న నిరుపేదలతో కూడిన ఎల్-1 జాబితాను సిద్ధం చేశారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తున్న చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి సర్వే చేసిన సందర్భంగా చూపిన స్థలంలోనే ఇంటి నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. ఆ స్థలంలోనే ఇంటి నిర్మాణానికి ముగ్గు పోయాల్సి ఉంటుంది. ఇళు కట్టే స్థలాన్ని సర్వే సమయంలోనే చూపారు. ఇప్పుడా స్థలం జియో ఫెన్సింగ్ చేయనున్నారు. ముగ్గు పోసే రోజు కార్యదర్శికి, వార్డు అధికారికి సమాచారం ఇవ్వాలి. సర్వేలో చూపిన స్థలం అదేనా, కాదా అని వారు ధ్రువీకరించాలి. తర్వాతే ప్రత్యేక యాప్‌లో స్థలం వివరాలు, అక్షాంశ, రేఖాంశాల వివరాలతో జియో ఫెన్సింగ్ చేస్తారు. తర్వాత తనిఖీకి వచ్చినప్పుడు ఆ స్థలం వద్ద నిల్చొని యాప్ ద్వారా పరిశీలిస్తారు. గతంలో ఇచ్చిన వివరాలు మ్యాచ్ అయితేనే ఫొటోలు, వివరాలు అప్‌లోడ్ అవుతాయి. ఏమాత్రం తప్పుడు సమాచారం ఉన్నా యాప్ తిరస్కరిస్తుంది. గతంలో ఇందిరమ్మ ఇళ్లలో చాలా అక్రమాలు చోటు చేసుకున్నాయన్న ఆరోపణలున్నాయి. ఒక స్థలంలో చూపించి మరో స్థలంలో ఇళ్లు నిర్మించు కోవడం.. పాత ఇళ్లకే రంగులు వేసి కొత్తవిగా చూపించి బిల్లులు తీసుకో వడం.. బేస్‌మెంట్ లెవల్లో మొదటి బిల్లు ఉపాధి నిధుల నుంచి కావడంతో అందిన కాడికి దోచుకున్నారు. ఇకపై అలాంటి వాటికి అవకాశం ఉండదు. అలా చేస్తే ఇల్లు మంజూరు రద్దు అవుతుందని, బిల్లు రాదని అధికారులు చెబుతున్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో మార్చి 8 తర్వాత ఆయా గ్రామాలు, పట్టణాలకు ఇళ్లు కేటాయించి మంజూరు చేయనున్నారు. ఆ వెంటనే ముగ్గు పోసి ఇళ్ల నిర్మాణాలను ఆరంభించనున్నారు.

## వ్యక్తిపై ఎలుగుబంటి దాడి



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలోని మావల మండలంలోగల వాగపూర్ గ్రామ అటవీ ప్రాంతంలో ఆదివాసి రైతుపై ఎలుగుబంటి దాడి చేసింది. దీంతో స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. వారు సంఘటన స్థలానికి చేరుకొని బాధితున్ని చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితుడు ఆదివాసి రైతు చాకటి దేవరావు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అటవీశాఖ జిల్లా అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, ఎఫ్ ఆర్ వో, ఎఫ్‌బిఓలతో కలిసి రైతుకు తక్షణ సహాయం కింద ఐదు వేల రూపాయలను అందజేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మావల మండలంలోని వాగాపూర్ గ్రామ శివారు ప్రాంతంలో అటవీకి అనుకొని ఉన్న తన పొలంలో రైతు చాకటి దేవరావు ఎప్పటిలాగే శనివారం కూడా పొలం పనులకు వెళ్లారని అన్నారు. తన పొలంలో పనిచేస్తుండగా ఆదివాసి రైతుపై ఎలుగు బంటి దాడి చేయగా తీవ్రంగా గాయపడ్డాడనీ అన్నారు. దీంతో ఈ విషయం తెలుసుకొని తమ ఫారెస్ట్ అధికారులు సిబ్బందితో కలిసి పరామర్శించారు.

## బెల్లంపల్లిలో ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పర్యటన

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ శనివారం సుడిగాలి పర్యటన చేశారు. బెల్లంపల్లి వచ్చిన ఆయన తొలుత మండలం లోని బట్వాన్‌పల్లిలో విద్యుత్ శాట్ సర్క్యూట్‌తో ఇల్లు కాలిపోయి నిరాశ్రయులైన ఇడిగిరాల భీమయ్య కుటుంబాన్ని పరా మర్శించారు. భీమయ్య కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటా అన్నారు. నిత్యం రోడ్డు ప్రమాదాలకు నిలవైన కన్నాల బెల్లంపల్లి చంద్రపూర్ జాతీయ రహదారిని పరిశీలించారు. ఇక్కడ మరో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ఎంపీని స్థానికులు కోరారు. అదేవిధంగా బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో జీటీ, కేరళ, నవ జీవన్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్లను నిలుపుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మునిమంద స్వరూప - రమేష్ కాంగ్రెస్ నాయకులు ఎంపీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలు బెల్లంపల్లి రైల్వే స్టేషన్లో ఆగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే మూడో ప్లాట్ ఫారం ప్రారంభిం చాలని, వినతి పత్రం అందజేశారు. ఈ సమస్య లు రైల్వే శాఖలు జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంగతి సత్యనారాయణ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు చంద్రశేఖర్, ఎలిగేటి శ్రీనివాస్, మధు, రాజేశ్వర్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల శ్రీనివాస్, బలరాం, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## గ్యాస్ వెల్డింగ్ చేస్తుండగా స్కూటీ దగ్ధం

**మంచిర్యాల, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో ప్రమాదవశాత్తు స్కూటీ దగ్ధమైంది. సిసిసి కార్నర్ సమీపంలోని రిలయన్స్ మార్ట్ పక్కన ఉన్న గ్యాస్ వెల్డింగ్ షాప్ వద్ద ఈ ఘటన చోటు చేసు కుంది. స్కూటీకి గ్యాస్ వెల్డింగ్ చేస్తుండగా మంటలు చెలరే గాయి. దీంతో వెంటనే మంటలను ఆర్పివేశారు. ఎండలు మండిపోతున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారులు సూచిస్తున్నారు.



### ద్విచక్ర వాహనం

## అదుపుతప్పి గాయాలు

**చింతలమానేపల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

ప్రమాదవసత్తు ద్విచక్ర వాహనంపై అదుపుతప్పి తీవ్రగాయాలైన సంఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బెజ్జూరు మండలంలోని పోతేపల్లి గ్రామానికి చెందిన రౌతు శంకర్ తన సొంత పనుల నిమిత్తం కగజ్ నగర్ నుండి ఇంటికి తిరుగు ప్రయాణంలో, ఆడే పెల్లి గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. స్థానికులు గమనించి కాగజ్‌నగర్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## రైలు ఢీ కొని పశువులు మృతి

**తలమడుగు, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

తలమడుగు మండల కేంద్రం శివారులో మహారాష్ట్ర పూర్ణ నుండి ఆదిలాబాద్ వచ్చే పూర్ణ ప్యాసింజర్ రైలు వచ్చే సమయంలో అటు వైపుగా దారి దాటుతున్న మహారాష్ట్రకు చెందిన రైతు కద్తాల్‌కు చెందిన పశువులు మరియు తలమడుగు మండల కేంద్రానికి చెందిన దాసరి సత్యనారాయణకు చెందిన పశువుల ను రైలు బలంగా ఢీ కొట్టడంతో కొన్ని పశువులు అక్కడికక్కడే మృతి చెందాయి మృతి చెందిన పశువుల లలో దాదాపు ఆ పశువులలో ఆరు పశువులు మరణించగా మిగతావి తీవ్ర గాయాలతో ప్రాణాలతో బయటపడ్డాయి చనిపోయిన పశువులను చూసి గ్రామస్తులు కన్నీరుమున్నీరు అయ్యారు రైతు ఇంటిల్లిపాదికి పంటకు ఆసరా గా ఉండే లక్షలు విలువలు జేసే పశువులు మృతి చెందడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

### లైంగికదాడి ఘటనలో

# ముగ్గురు నిందితుల అరెస్టు

**సకాలంలో స్పందించిన ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ జానకీ షర్మిల**



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలో మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన ట్లు జిల్లా ఇన్చార్జి ఎస్పి జానకి షర్మిల తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం సత్వరమే స్పందించి శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండ నిందితులను సకాలంలో అరెస్టు చేసి, న్యాయస్థానం ముందు హాజరు పరిచి జిల్లా జైలుకు పంపించినట్లు జిల్లా ఇన్చార్జి ఎస్పి శనివారం తెలి యజేశారు. ముందుగా విషయం తెలుసుకున్న ఎస్పీ రాత్రి రిమ్స్ ఆసుపత్రికి చేరుకుని సంబధిత అధికారులకు సూచనలు చేయటం జరిగిందన్నారు. గత రాత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని, సంఘటన స్థలాన్ని స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరూ సంయమనం పాటించాలని సోషల్ మీడియాలో నమ్మవద్దని, అదేవిధంగా వాటిని సృష్టించి వ్యాప్తి చేసేవారిని, ప్రజలను రెచ్చగొట్టేలా వ్యవహరించే వదంతులను పుకార్లను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. అరెస్టయిన నిందితుల్లో ఇంగోలే అనిల్,ఇంగోలే గం గాధర్, దుప్పాత్రే సుష్మ లను పలు సెక్షన్ ల పోక్సో యాక్ట్ 2012 తో క్రైమ్ నెంబర్ 42/2025 తో కేసు నమోదు చేశామని తెలిపారు.ఎలాంటి సందేహం లేకుండా, నిష్పక్ష పాతంగా దర్యాప్తు కొనసాగుతుందని తెలియజేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున ఎవరు గుమికూడి ఉండకుండా, సభలు, సమా వేశాలు నిర్వహించకుండా ఉండాలని, ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటనపై ఎవరైన సోషల్ మీడియాలో తప్పడు ప్రచారం చేస్తే కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా ఇన్చార్జి ఎస్పీతో పాటుగా ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, సిబ్బందిపాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలలో పూర్తి సౌకర్యాలు కల్పించాలి

## జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ కుమార్ దీపక్ సమీక్షా సమావేశం

**మంచిర్యాల, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ, గురుకుల పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్‌తో కలిసి జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్, వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి, అల్ప సంఖ్యాక వర్గాల శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, కస్తూరిభా గాంధీ విద్యాలయాలు, వివిధ సంక్షేమశాఖ పరిధిలో కొనసాగుతున్న వసతి గృహాలలో విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించడంలో భాగంగావ ప్రతి పాఠశాలలో తాగునీరు, విద్యుత్, వంటశాలలు, భోజనశాలలు, మూత్రశాలలు, శౌచాలయాలు, ప్రహారీగోడ, అదనపు గదులు ఇతర అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ, మైనార్టీ సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల పరిధిలోని పాఠశాలల్లో సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లాలోని నెన్నెల, కాసిపేట, హాజీపూర్, జన్నారం, తాండూర్ మండలాల గిరిజన విద్యార్థుల కొరకు ప్రధానమంత్రి జె.యు.జి.ఎ. పథకం క్రింద నూతన వసతిగృహ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. విద్యార్థుల సంక్షేమంపై వసతిగృహాల సంక్షేమ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని, వసతిగృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైతే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సహకారం తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల భవనాలకు ప్రహారీగోడ ఏర్పాటు చేసేందుకు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, భోదనేతర సిబ్బంది నిబంధనలు ఉల్లంఘించినట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు, రవీందర్, పురుషోత్తం తదదితరులు పాల్గొన్నారు.

# పవర్ శిక్షణా తరగతులు: డిపో మేనేజర్ విశ్వనాథ్



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆసిఫాబాద్ డిపోలో 18-02-2025 తేదీ నుండి వీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు సిబ్బందికి వారం రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. కాగా శనివారం ఆసిఫాబాద్ డిపో మేనేజర్ విశ్వనాథ్ శిక్షణ తీసుకుంటున్న సిబ్బందికి తగు విషయాలను చెప్పడం జరిగింది. సిబ్బందికి శిక్షణలో భాగంగా ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఆటల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

# టీచర్‌గా మారిన కలెక్టర్

**కాసిపేట, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కాసేపు టీచర్‌గా మారారు. జిల్లాలోని కాసిపేట మండలం కోనూర్, తాటిగూడ గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్ స్థానిక పాఠశాలలను సందర్శించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలిం చారు. విద్యార్థులతో చదివించడంతో పాటు వారికి పలు అంశాలను బోధించారు. విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు. ఉపాధ్యాయుల హాజరు పట్టిక పరిశీలించి సమయపాలన పాటించాలని టీచర్లను ఆదేశించారు. పాఠ్యాంశాల బోధనలో కార్యాచరణ ప్రకారంగా తరగతులు నిర్వహించాలని సూచించారు. కాగా, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరుగనున్న పదో తరగతి బోర్డ్ ఎగ్జామ్స్‌ను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 9,189 మంది విద్యార్థులు, 221 మంది ఒకసారి ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయనున్నారు.



# నేరనియంత్రణకు చర్యలు తీసుకోవాలి

**కేసులు పెండింగ్ లేకుండా చూడాలి**
**సైబర్ క్రైమ్, గంజాయి, జూదం, పశువులు, పీడీఎఫ్ బియ్యం అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి**
**నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు**



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**
నేర నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసు కోవాలని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోలీసులు అందుబా టులో ఉంటూ ప్రజలకు సమర్ధవంతమైన సేవలను అందిస్తూ స్టేషన్ ల్లో కేసులు పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు. మహిళల భద్రతకు భరోసా కల్పిస్తూ సైబర్ క్రైమ్, గంజాయి, జూదం, పశువులు, పీడీఎఫ్ బియ్యం అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. నేర నియంత్రణలో భాగంగా రాత్రుల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేసి. పాత నేరస్తుల కదలికలపై నిఘా పెంచాలని సూచించారు. అలాగే 27న నిర్వహించనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు. ఏఎస్పీ చిత్తరంజన్. డీఎస్పీలు కరుణాకర్. రామానుజం తదితరులున్నారు.

# జగదంబాదేవి, సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**ఖానాపూర్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**
మండలంలోని సత్తెనపల్లి గ్రామంలో జగదంబాదేవి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వేడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల చదువుపై నిత్యం తల్లిదండ్రులు మానిటరింగ్ చేయాలి



## జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు

**నిర్మల్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**
తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై ప్రతినిత్యం మానిటరింగ్ చేస్తూ ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు తెలిపారు. శనివారం సారంగాపూర్ మండలంలోని బీరవెల్లి ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నిర్వహించబడుతున్న తల్లిదండ్రుల సమావేశాన్ని, టీ-షాట్ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు 100% హాజరవ్వాలని తెలిపారు. బడికి రాని పిల్లలను గుర్తించి , ఉపాధ్యాయులు పాఠశాలకు క్రమంగా వచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో నిర్వహించే సమావేశాలకు విధిగా హాజరు కావాలన్నారు. వారి పిల్లల ప్రగతిని ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకోవాలని చెప్పారు. ప్రతి విద్యార్థి తల్లి లేదా తండ్రి సమావేశాలకు విధిగా హాజరు కావడంతో పదవ తరగతి పరీక్షల పై అవగాహన పొందుతారన్నారు. ఎన్ని పరీక్షలు ఉంటాయి ,పరీక్షల్లో ఎన్ని మార్కులు సాధిస్తే ఉత్తీర్ణులవుతారు అనే విషయాలను తెలుసుకోవచ్చు అన్నారు. ఉత్తీర్ణులయ్యేందుకు ఎలా చదవాలి అనే విషయాలను ఉపాధ్యాయులతో తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి చెప్పారు. నిరక్షరాసులైన తల్లిదండ్రులు కూడా ఓపెన్ స్కూల్ విధానంలో చదువుకునే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా గడిచిన రెండు సంవత్సరాలుగా రాష్ట్రస్థాయిలోనే పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలిచిందని ,ఈ సంవత్సరం కూడా ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని పొందుట ద్వారా హ్యాట్రిక్ సాధించే విధంగా పూర్తి కృషి చేయాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆకాంక్షను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ



సమన్వయకర్తలు నరసయ్య ,ప్రవీణ్ కుమార్ ,జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయన్న, సిఆర్‌పి రాజరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# తేమ తాకట్లు.. పత్తి రైతు కుదేలు

# సీసీఐ.. అంతే..!

- మార్కెట్ యార్డులో ఆగని దళారుల దంగా
- రైతుల పేరిట బయట పత్తి విక్రయాలు..
- వివిధ కారణాలతో పది రోజుల తర్వాత పత్తి కొనుగోళ్లను ప్రారంభించిన సీసీఐ అధికారులు..
- ప్రైవేటు వైపే పత్తి రైతుల మొగ్గు..
- సీసీఐ, మార్కు యార్డు అధికారుల పర్యవేక్షణ కరువు.
- ఇదే అదనుగా వ్యాపారులు అడ్డగోలుగా నిర్ణయం..
- పెట్టుబడి వచ్చేలా లేదని రైతుల ఆవేదన

**ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో పత్తి విక్రయాల్లో దళారుల దందా కొనసాగుతూనే ఉంది. కొన్ని రోజులుగా దళారులు మాయాజాలం ప్రదర్శిస్తూ అమాయక రైతుల పేరిట వందల క్వింటాళ్ల పత్తిని సీసీఐకి విక్రయిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామాలు, మండల కేంద్రాల్లో రైతుల వద్ద నుంచి పం టను తక్కువ ధరకు కొని మద్దతు ధరతో సీసీఐకి విక్రయిస్తున్నారు. జిల్లాలోని నార్నూర్, ఇంద్రవెల్లి, ఇచ్చోడతో పాటు కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్, జైనూర్, మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలకు చెందిన దళారులు దందాకు పాల్పడుతున్నారు. రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు క్వింటాలుకు రూ.6500 వరకు కొనుగోలు చేసి సీసీఐకి క్వింటాలుకు రూ.7421 చొప్పున విక్రయిస్తు న్నారు. దళారులు భారీ వాహనాల్లో వంద క్వింటాళ్ల వరకు పత్తిని తీసుకువస్తుండడంతో అధికారులు కొనుగోలు చేయడం లేదు. వ్యాన్‌లు, ట్రాక్టర్‌లో పత్తిని తీసుకువస్తేనే కొనుగోలు చేస్తున్నారు. దీంతో దళారులు ఐచర్ వాహనాల్లో కాకుండా మినీ వాహనాల్లో పంటను తీసుకు వస్తున్నారు. మార్కెట్ యార్డుల్లో పంట విక్రయాల్లో తేమ, పత్తి నాణ్యత విషయంలో ధర తగ్గిస్తున్న సీసీఐ అధికారులు దళారులు విక్రయించే పంట విషయంలో చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తు న్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో పత్తి విక్రయాల్లో దళారుల దందా కొనసాగుతూనే ఉంది. కొన్ని రోజులుగా దళారులు మాయాజాలం ప్రదర్శిస్తూ అమాయక రైతుల పేరిట వందల క్వింటాళ్ల పత్తిని సీసీఐకి విక్రయిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామాలు, మండల కేంద్రాల్లో రైతుల వద్ద నుంచి పంటను తక్కువ ధరకు కొని మద్దతు ధరతో సీసీఐకి విక్రయిస్తున్నారు. జిల్లాలోని నార్నూర్, ఇంద్రవెల్లి, ఇచ్చోడతో పాటు కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్, జైనూర్, మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలకు చెందిన దళారులు అక్రమ దందాకు పాల్పడుతున్నారు.

రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు క్వింటాలుకు రూ.6500 వరకు కొనుగోలు చేసి సీసీఐకి క్వింటాలుకు రూ.7421 చొప్పున విక్రయిస్తున్నారు. దళారులు భారీ వాహనాల్లో వంద క్వింటాళ్ల వరకు పత్తిని తీసుకువస్తుండడంతో అధికారులు కొనుగోలు చేయడం లేదు. వ్యాన్‌లు, ట్రాక్టర్‌లో పత్తిని తీసుకువస్తేనే కొనుగోలు చేస్తున్నారు. దీంతో దళారులు ఐచర్ వాహనాల్లో కాకుండా మినీ వాహనాల్లో పంటను తీసుకువస్తున్నారు. మార్కెట్ యార్డుల్లో పంట విక్రయాల్లో తేమ, పత్తి నాణ్యత విషయంలో ధర తగ్గిస్తున్న సీసీఐ అధికారులు దళారులు విక్రయించే పంట విషయంలో చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు అంటున్నారు.

**పది రోజుల తర్వాత కొనుగోళ్లు ప్రారంభం...**

జిల్లాలో పది రోజుల నుంచి సర్వర్ సమస్య కారణంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ)పత్తి కొనుగోళ్లు నిలిచిపోయాయి. దీంతో రైతులు తక్కువ ధరకు పంటను ప్రైవేట్ వ్యాపారులకు క్వింటాలుకు రూ.6920కి విక్రయించి నష్టపోయారు. పది రోజుల తర్వాత ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. జిల్లాలో మిగతా మార్కెట్ యార్డుల్లో ఎక్కడా పత్తి కొనుగోళ్లు లేకపోవడంతో ఆయా ప్రాంతాల నుంచి సైతం ఇక్కడికే తీసుకువస్తున్నారు. దళారులు వాహనాల్లో ఎక్కువ మొత్తంలో పంటను మార్కెట్‌యార్డుకు తీసుకువస్తుండడంతో రైతులు పంట విక్రయానికి ఇబ్బంది పడుతున్నారు. ఆదిలాబాద్ మార్కెట్‌యార్డులో పత్తి విక్రయాల్లో అక్రమాలు జరిగాయంటూ మార్కెట్‌యార్డు కార్యదర్శి మధుకర్‌ను ఇటీవల సస్పెండ్ చేశారు. దళారులు తీసుకువచ్చిన పత్తికి సీసీఐకి విక్రయించేందుకు వీలుగా టెంపరరీ రిజిస్ట్రేషన్ పత్రాలు జారీ చేశారనే ఆరోపణలు రావడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. పత్తి కొనుగోళ్లలో దళారుల దందాకు అడ్డుకట్ట వేయాలని రైతు సంఘాలు కోరుతున్నారు.

**దళారుల అక్రమ దందాను అరికట్టాలి...**

జిల్లాలో సీసీఐ పత్తి విక్రయాల్లో దళారుల దందాను నివారించేందుకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి. రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు పంటను కొనుగోలు చేస్తున్న దళారులు, మద్దతు ధరకు సీసీఐకి పంటను విక్రయిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. అమాయక రైతులను డబ్బులు ఆశగా చూపి వారి పట్టాపాసు పుస్తకాలు, ఆధార్‌కార్డులు తీసుకుని పంటను వారి పేరిట పంటను విక్రయిస్తున్నారు. పంట కొనుగోళ్లలో రైతుల వివరాలను పూర్తిగా పరిశీలించాలి.

# బీజేపీతోనే సకలజనులు కోరుకున్న మార్పు

- బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ఒక్కటే..
- రేషన్ బియ్యం సహా గ్రామాల్లో జరిగే అభివృద్ధి నిధులన్నీ కేంద్రానివే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని..
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు ముల్క కొమురయ్య, అంజిరెడ్డిని గెలిపిస్తే కౌన్సిల్‌లోనూ మీ అందరి పక్షాన ప్రశ్నించే గొంతులు అవుతారు..
- బైంసా, ఖానాపూర్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**ముథోల్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన గత బీఆర్ఎస్ తరహాలోనే సాగుతోందని, ఉద్యమకారులు, నిరుద్యోగులు, సకలజనులు కోరుకున్న మార్పు బీజేపీతోనే సాధ్యమని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బైంసా, ఖానాపూర్లో శనివారం నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు, ప్రైవేటు ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశాల్లో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే, పార్టీ జెండా, సీఎం, పాలకులు తప్ప.. దోపిడీ, అవినీతి ఏమాత్రం మారలేద న్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల గురించి చర్చించి పోరాడే ఎమ్మెల్సీలు లేకుండా పోయారని అన్నారు. ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చి అమలులో విఫలమయ్యార న్నారు. మహిళలకు రూ.2,500, విద్యార్థినులకు స్కూటీలు, నిరుద్యోగులకు రూ.4 వేల భృతి, రైతుభరోసా, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, ధాన్యంపై రూ. 500 బోనస్, ఇందిరమ్మ ఇళ్లు వంటి హామీలతో కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించిందన్నారు. గత బీఆర్ఎస్ పాటు ప్రస్తు త కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు, ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. 317 జీవోతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఐదు డీఏలు చెల్లించలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. అందుకే ఓట్లు అడిగే ముఖం లేక కనీసం అభ్యర్థులను నిలబెట్టలేకపోయారన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు విద్యుత్, ఎరువులు, విత్తనాల కొరత ఉండేదని, ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ హయాంలో ఎరువుల కొరత, కరెంట్ సమస్య లేకుండా చర్యలు తీసుకుందన్నారు. రైతులకు ఠంచనుగా కిసాన్సమ్మాన్ నిధులు జమచేస్తోందని, ఉద్యోగ విరమణ పొందినవారికి వెంటనే ప్రయోజనాలు అందిస్తోందన్నారు. గ్రామ పంచాయతీలకు 14, 15 ఆర్థిక సంఘం నిధులు కేటాయిస్తోందన్నారు. బీజేపీతోనే ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం సాధ్యమని పేర్కొన్నారు. నిరుద్యోగుల సమస్యలపై వచ్చిన 20 వేల దరఖాస్తులు నేటికీ పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఖానాపూర్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని సుదాకర్ కోరారు. రాష్ట్రంలో రూ.8,500 కోట్లు రీయింబర్స్ మెంట్ రావాల్సి ఉందని దీనిపై పోరాటం చేస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రభుత్వాలు కేజీబీవీ ఉద్యోగులు, అంగన్వాడీలు, ఇతర ఉద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగుల పక్షాల అసెంబ్లీలో ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు మల్క కొమురయ్య, అంజిరెడ్డిని గెలిపిస్తే కౌన్సిల్‌లోనూ మీ అందరి పక్షాన ప్రశ్నించే గొంతుకలు అవుతారని మంత్రి గ్రాడ్యుయెట్లను కోరారు. అంతకుముందు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి, ఎంపీ గోడం నాగేశ్, ఆదిలాబాద్, ముథోల్ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, రామారావుపటేల్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రితేశ్ రాథోడ్, మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రరెడ్డి, రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి, ఆకుల శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ మహేందర్, ఉపేందర్, మనోజ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## అటవీ అధికారుల దౌర్జన్యాలను

# విరమించుకోవాలి

**జన్నారం, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలో గత 4 రోజుల క్రితం ఫారెస్ట్ శాఖ అధికారులు గడ్డం గూడెంలో పేదలకు చెందిన సుమారు 20 ఇండ్లకు పైగా దౌర్జన్యంగా కూల్చి వెయ్యడం, పెదలను రోడ్డు పాలు చేయడాన్ని సీపీఐ(ఎం) మంచిర్యాల జిల్లా కమిటీ, జన్నారం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకే రవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో, పార్టీ నాయకులు దాసర్ల రాజన్న అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని దేవుని గూడా గ్రామపంచాయతీ పరిధిలోని గడ్డం గుడాలో, పేదలు కూలీ, నాలీ చేసుకుంటు 25,30 సం.రాలుగ ఇండ్లు కట్టుకొని నివాస్తున్నారు. ఇలాంటి వారిపై కనికరం లేని ఫారెస్ట్ శాఖ అధికారులు జేసిబిలు, ట్రాక్టర్లతో వచ్చి ఇండ్లను కూల్చి వేసి పేదలను తీవ్రపదజలంతో తిట్టడం, కొట్టడం అవమాన పర్చుడాన్ని చూస్తుంటే పేదలందరికి ఇండ్లు కట్టెంచే బాధ్యత మాదే అన్న బీజేపీ మోడీ ప్రభుత్వం, మరో ప్రక్క ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. పేదలపై ఇంత జూలుం చెయ్యడం సిగ్గు చేటు అన్నారు . అవమానం బరించలేని వ్యక్తి ఆత్మ హత్యకు ప్రయత్నించాడని చూస్తుంటే ఫారెస్ట్ శాఖ అధికారులు ఎంత దుర్మార్గంగా వ్యవరిస్తున్నరో అర్దం అవుతుందన్నారు. ఇండ్లు కూల్చి వేసిన ప్రాంతంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నారు. ఫారెస్ట్ శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. లేకుంటే బాధితుల తరుపున సీపీఐ(ఎం) అధ్వర్యంలో పోరాటం చెయ్యడం జరుగుతుందని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి, కనికరం అశోక్, దుంపల రంజిత్ కుమార్, మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు, మండల నాయకులు కొండ గొర్ల లింగన్న, దాసండ్ల రాజన్న, అంబటి లక్ష్మన్, ఆత్రం రాజు, రాజవ్వ, మౌనిక, టేకం రమేష్, తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో హెచ్చరిక బోర్డు మాయం

**చెన్నూర్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా చెన్నూరు శివారులోని సర్వే నెంబర్ 863 లో గత 11 సంవత్సరాల క్రితం జర్నలి స్టులకు అప్పటి అధికార పార్టీ నాయకులు, రెవెన్యూ అధి కా రులు రెండెకరాల ప్రభుత్వ భూమిని జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం ప్రతిపాదించి ఉత్తర్వులు జారీ చేశారు. సదరు భూమిని పట్టణానికి చెందిన భూ బకాసురులు కొంతమంది రాజకీయ నాయకుల అండదండలతో భూమి తమదేనంటూ భూమిని కబ్జా చేసుకుని ఇష్టరా జ్యంగా వ్యవ హరిస్తున్నారు. సదరు భూమిలో రెండు రోజుల క్రితం స్థానిక జర్నలిస్టుల వినతి మేరకు స్థానిక తహసిల్దార్, సిబ్బంది ఆ భూమిలో ఇది ప్రభుత్వ భూ మి ఆక్రమించిన వారికి శిక్షలు తప్పవని హెచ్చరిక బో ర్డులు ఏర్పాటు చేశారు. ఇది గమనించిన బోర్డును మా యం చేసి తహసీల్దార్ సిబ్బందికి సవాల్ విసిరారు. విషయం తెలుసుకున్న స్థానిక తహసీల్దారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి నిందితులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సీఐని కోరారు.

## మనస్థాపంతో ఒకరి బలవన్మరణం

**ముథోల్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

భార్య కాపురానికి రావడంలేదని మన స్థాపనతో వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన లోకేశ్వరం మండలంలో జరి గింది. ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం నాందేడ్ ప్రాం తానికి చెందిన డబ్బే కర్ బీరప్ప (42) కు 20 సంవత్సరాల క్రితం బోధన్ ప్రాంతానికి చెందిన లక్ష్మి అనే మహిళతో వివాహం అ య్యింది. గత కొంతకాలంగా దంపతులు మధ్య గొడవలు జరుగు తుండగా గత నాలుగు నెలల క్రితం ఆమె తల్లిగారింటికి వెళ్ళింది. ఆమెకు నచ్చజెప్పి కాపురానికి తీసుకువచ్చేందుకు శుక్రవారం మృ తుని సోదరి నగరి భాయి అతని స్నేహితుడు సాయినాథ్ తో కలిసి నిజామాబాద్ వెళ్లారు. కాగా మృతుని భార్య కాపురానికి వచ్చేది లేదని చెప్పడంతో మనస్థాపం చెంది మన్మద్ ఎక్స్ రోడ్డు వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని సోదరి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఏరియా ఆస్పత్రిని సందర్శించిన సింగరేణి డైరెక్టర్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లిలోని సింగరేణి ఏరియా ఆస్పత్రిని సింగరేణి డైరెక్టర్(ప్రాజెక్టు, ప్లానింగ్) కే.వెంకటేశ్వర్లు శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఇటీవల డైరెక్టర్(పీపీ)గా పదోన్నతి పొందిన అనంతరం తొలిసారిగా వచ్చిన ఆయనకు వైద్యులు, సిబ్బంది, కార్మిక సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. వెంకటేశ్వర్లు వైద్యులతో ఏరియా ఆసుపత్రి స్థితిగతులు తెలుసు కున్నారు. కార్మిక సంఘాల నాయకులు, ప్రజాసంఘాల బాధ్యులు, రిటైర్డ్ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం పోటాపోటీగా వినతి పత్రాలు అందజేశారు. వైద్యనిపుణులు, సిబ్బందిని నియమించి కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని, మందుల కొరత లేకుండా చూడాలని కోరారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రి సమస్యల పరి ష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొ న్నారు. కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ వ్యవసాయాధికారిపై సస్పెన్షన్ వేటు

### కొరడా ఝుళిపించిన కలెక్టర్ రాజర్షి షా

**ఇచ్చోడ, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

వ్యవసాయశాఖలో చోటు చేసుకున్న అక్రమాలపై కలెక్టర్ రాజర్షి షా సీరియస్ అయ్యారు. ఇచ్చోడ వ్యవసాయశాఖలో అక్రమాలపై విచారణకు ఆదేశించారు. ఈ క్రమంలో జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్ స్వామి, మార్కెటింగ్ ఏడీ గజానంద్ ఇటీవల విచారణ చేపట్టారు. అక్రమాలు జరిగినట్లుగా నిర్ధారించి కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. అందులో పత్తి కొనుగోళ్లలో గోల్మాల్, ధ్రువీకరణ ప త్రాల జారీలో అక్రమాలను తేల్చారు. ఇచ్చోడ ఏవో జాదవ్ కైలాస్ ఇష్టారీతిన టెంపరరీ రిజిస్ట్రే షన్లు జారీ చేయడంపై కలెక్టర్ కొరడా ఝుళిపించారు. సదరు అధికారిపై సస్పెన్షన్ వేటు వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యవహారం వ్యవసాయశాఖలో చర్చనీయాంశంగా మారింది. మిగతా అక్రమార్కుల్లో గుబులు మొదలైంది. జిల్లాలోని ఆయా వ్యవసాయశాఖ కార్యాలయాల్లో తనిఖీలు చేపడితే మరిన్ని అక్రమాలు బయటకు వచ్చే అవకాశముందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## సమాజ సుస్థిరతకు యువత తోడ్పడాలి

### ట్రిపుల్ ఐటీలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన - ఇన్‌చార్జీ వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్

**ముథోల్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**

సమాజ సుస్థిరతకు యువత తోడ్పాటు అందించాలని నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీ ఇన్చార్జి వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ తెలిపారు. 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల(ఎస్డీజీఎస్) కార్యక్రమాన్ని ప్రా రంభిం చింది. కార్యక్రమాన్ని ఎ.గోవర్ధన్, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓయస్డీ) ప్రొఫెసర్ ఇ.మురళీ దర్శన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏవో రణధీర్ సాగి, ఇతర అధికారుల సమక్షంలో అధికారికంగా ప్రారంభించారు. 17 ఎస్డీజీల ముఖ్య ఉద్దేశం స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం, ప్రపంచ సవా ళ్లను ఎదుర్కోవడం, అందరికీ మెరుగైన భవిష్యత్తును నిర్ధారించడం అని గోవర్ధన్ తెలిపారు. ఆర్జీ యూకేటీ విద్యార్థులు 17 అంశాల్లో 10 అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. పేదరిక నిర్మూలన, స్థిరమైన వ్యవసాయం, ఆహార భద్రత, ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన విద్య సమగ్ర సమా న విద్యను అందించడానికి తగిన ఆలోచనలు చేయాలని సూచించారు. స్థిరమైన మౌలిక సదు పా యాలు, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, వాతావరణ మార్పు దాని ప్రభావాలను పరిష్కరిం చడం అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం శుభ పరిణామన్నారు. ఆర్జీ యూకేటీ స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందని తెలిపారు.

## పచ్చి ఉల్లిపాయతో

# ఎన్నో ప్రయోజనాలు

పచ్చి ఉల్లిపాయలు అనేవి కొందరు తింటుంటారు. పూర్వం కొందరు చద్దన్నంతో ఉల్లిపాయలు తినేవారు. ప్రస్తుతం రోజుల్లో చాలా మంది బిర్యానీతో పచ్చి ఉల్లిపాయలను తింటున్నారు. అయితే ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదని కొందరు అంటుంటారు. ఎందుకంటే ఉల్లిపాయ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఉల్లిపాయల్లోని పోషకాలు శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు అనారోగ్య సమస్యల బారిన పడకుండా చేస్తుందని నిపుణులు అంటున్నారు. ప్రస్తుతం కొందరు కేవలం బిర్యానీ, మసాలా కూరలకు మాత్రమే ఉల్లిపాయలను వాడుతుంటారు. అయితే డైలీ ఒక పచ్చి ఉల్లిపాయను తినడం వల్ల ఆరోగ్యానికి బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మరి పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఈ స్టోరీలో చూద్దాం.



**గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది**

పచ్చి ఉల్లిపాయలను తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులోని క్వెర్సెటిన్ అనే పాలీఫెనాల్ అధిక రక్తపోటు, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గిస్తుంది. దీంతో గుండె పోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.

**యాంటీ ఆక్సిడెంట్లు**

ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి అలెర్జీలను తగ్గించడంతో పాటు ఇన్ఫెక్షన్లు రాకుండా చేస్తాయి. ఎరుపు ఉల్లిపాయల్లో కంటే పసుపు ఉల్లిపాయలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిలో 11 రెట్లు ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలో వాపును తగ్గించడంతో పాటు ఫ్రీ-రాడికల్‌ను కూడా తగ్గిస్తాయి. వీటివల్ల అనారోగ్య సమస్యలు కూడా దరిచేరవు.

**క్యాన్సర్ సమస్యల నుంచి విముక్తి**

పచ్చి ఉల్లిపాయలను తినడం వల్ల క్యాన్సర్ సమస్యల నుంచి విముక్తి పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఉల్లిలోని సేర్విన్స్ ఆర్గానోసల్ఫర్, ఫ్లేవానాల్స్ వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు కూడా దరిచేరవు.

**తక్కువ కొలెస్ట్రాల్**

ఉల్లిపాయలను పచ్చిగా తినడం వల్ల కొలెస్ట్రాల్ పూర్తిగా తగ్గుతుంది. ఇవి ధమనులలో ఉన్న కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. దీంతో శరీరంలో చెడు కొలెస్ట్రాల్ అనేది ఉండదు. దీంతో ఊబకాయం వంటి సమస్యల బారిన పడరు. బరువు ఎక్కువగా పెరగకుండా నియంత్రణలో ఉంటుంది. కాబట్టి పచ్చి ఉల్లిపాయలను తినండి. పూర్వం రోజుల్లో పచ్చి ఉల్లిపాయలను ఎక్కువగా తినేవారు. అందుకే ఎలాంటి అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఫిట్‌గా ఉండేవారు.

**కళ్లు ఆరోగ్యం**

పచ్చి ఉల్లిపాయల వల్ల కళ్లు ఆరోగ్యంగా ఉంటారు. ఉల్లిపాయలు క్వెర్సెటిన్, సల్ఫర్ సమ్మేళనాలతో నిండి ఉంటాయి. ఇవి కళ్లను రక్షించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. ప్రస్తుతం రోజుల్లో చాలా మంది కంటి సమస్యలతో బాధపడుతున్నారు. అలాంటి వారు డైలీ వీటిని తినడం వల్ల కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.






## 'ఛావా'కు మోడీ ప్రశంసలు

సంతోషాన్ని వెల్లడిరచిన నటుడు విక్కీ కౌశల్ విక్కీకౌశల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఛావా' పై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించడంపై నటుడు విక్కీ కౌశల్ ఆనందం వ్యక్తంచేశారు. తమ చిత్రాన్ని ప్రశంసించిన ప్రధానికి ధన్యవాదాలు చెప్పారు. సంతోషంతో మాటలు రావడం లేదని తెలుపుతూ ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. ఒక చారిత్రక గౌరవం. గౌరవనీయులైన ప్రధాని నరేంద్రమోదీ ఛావాను ప్రశంసించడం, ఛత్రపతి శంభాజీ మహరాజ్ త్యాగాన్ని కీర్తించడం గర్వించదగిన గొప్ప క్షణం అని పేర్కొన్నారు. 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఛావా' చిత్రాన్ని ఉద్దేశించి మాట్లాడారు. హిందీ సినిమాతో పాటు మరాఠీ చిత్రాల స్థాయిని పెంచడంలో మహారాష్ట్ర, ముంబయి కీలకపాత్ర పోషించింది. కొత్త సినిమా 'ఛావా' ప్రస్తుతం అంతటా ఆదరణ సొంతం చేసుకుంది. శివాజీ సావంత్ మరాఠీ నవల వల్లే ఈ శంభాజీ మహరాజ్ వీరత్వాన్ని చిత్ర రూపంలో పరిచయం చేయడం సాధ్యమైందని అన్నారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవితాధారంగా రూపొందిన చిత్రమే 'ఛావా'. శంభాజీ మహరాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య యేసుబాయి పాత్రలో రష్మిక నటించారు. శంభాజీ కథలో కీలకమైన ఔరంగజేబు పాత్రను అక్షయ్ ఖన్నా పోషించారు. ఫిబ్రవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చి విశేష ఆదరణను సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ యాక్టింగ్‌కు సినీ ప్రముఖులు సైతం ఫిదా అవుతున్నారు. విక్కీ అద్భుతంగా నటించారంటూ ప్రశంసిస్తున్నారు. విడుదలైన తొలి వారంలో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా వసూలుచేసినట్లు విశ్లేషకుల అంచనా.

Nabha Natesh



కనిపించి..కనిపించని

## ఎద అందాలతో..

టాలీవుడ్ హీరోయిన్ నభా నటేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. సుమంత్ శైలేంద్ర సరసన లీ సినిమాతో సినీ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. తర్వాత అదే ఏడాది ఈ బ్యూటీ సాహెబా చిత్రంలో అవకాశం కొట్టేసింది. ఓ స్పెషల్ సాంగ్‌లో స్టెప్పులేసి యువతను ఫిదా చేసింది. తర్వాత సుధీర్ బాబుతో నన్ను దోచుకుందువటే మూవీలో నటించింది. అనంతరం నభా నటేష్ ఎనర్జిటిక్ రామ్ పోతినేని సరసన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో నటించి జనాల మెప్పు పొందింది. బాక్సాఫీసు వద్ద ఈ మూవీ మంచి టాక్ సొంతం చేసుకుంది. వసూళ్ల విషయంలో కూడా దూసుకుపోయింది. ఈ దెబ్బకు ఈ ముద్దుగుమ్మకు రవితేజ్ తో నటించే చాన్స్ దక్కింది. డిస్కో సినిమా కోసం దర్శక నిర్మాతలు ఈ భామను అప్రోచ్ అయ్యి.. కథానాయికగా ఎంపిక చేశారు తర్వాత సోలో బ్రతుకే సోబెటర్‌లో కూడానటించింది. తెలుగులో కాకుండా ఈ అమ్మడు కన్నడలో కూడా నటించి తన సత్తా చాటింది. వజ్రకాయ, లీ, సాహెబా అధుగో.. తెలుగులో డిస్కో రాజా, అల్లుడు అదుర్స్, మాస్ట్రో, డార్లింగ్ వంటి సినిమాల్లో నటించింది. ఈ బ్యూటీ స్వయంభు సినిమాలో నటిస్తుంది. స్వయంభూ చిత్రంలో నిఖిల్ సిద్ధార్థ , నభా నటేష్ ప్రధాన పాత్రలు పోషించారు. ఇది 15 మార్చి 2025న థియేటర్లలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉంది. అయితే ఓ వైపు నభా నటేష్ సినిమాల్లో బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. ఈ బ్యూటీ స్టైలిష్ డ్రెస్ ధరించి కనిపించి కనిపించని ఎద అందాలతో ఫొటో షూట్ చేసింది.

## ఓదెల-2లో నాగసాధుగా తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓదెల 2 ఓదెల రైల్వే స్టేషన్ సినిమాకు సీక్వెల్‌గా ఈ సినిమా రాబోతుంది. సూపర్‌నాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు టాలీవుడ్ దర్శకుడు సంపత్ నంది కథను అందిస్తుండగా.. అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. మధు క్రియేషన్స్ మరియు సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్‌లపై డి. మధు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో తమన్నా ఒక నాగ సాధువు పాత్రలో కనిపించనుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే.. ఓదెల గ్రామాన్ని దుష్ట శక్తుల నుంచి నాగ సాధువు అయిన తమన్నా ఎలా రక్షిస్తుంది అనే కథాంశంతో ఈ సినిమా రాబోతుంది. ఇక టీజర్ బ్యాక్‌గ్రౌండ్‌లో వినిపించే శివ భక్తి గీతం గుస్ బంప్స్ తెప్పించేలా ఉండగా.. తమన్నా యొక్క నాగ సాధువు లుక్, ఆమె తీవ్రమైన యాక్షన్ సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి.




## హిచ్‌కాక్ రెండో ఎడిసన్

### ప్రారంభించిన చిరు

ప్రపంచ సినిమాపై తనదైన ముద్ర వేసిన దర్శకుల్లో ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ ఒకరు. సస్పెన్స్ థ్రిల్లర్స్ తీసే దర్శక రచయితలకు ఆయన సినిమాలు ఇన్స్పిరేషన్. ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, అలానే ఆయన తొలి సినిమా విడుదలై వందేళ్లు అయిన సందర్భంగా హిచ్‌కాక్ సినీ జీవితంపై 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' పేరుతో సీనియర్ జర్నలిస్ట్, సినీ రచయిత పులగం చిన్నారాయణ, ఐఆర్‌టిఎస్ అధికారి రవి పాడితో కలిసి పుస్తకం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 18న ఈ పుస్తకం ఫస్ట్ కాపీ విడుదలై, పుస్తకాలన్నీ అమ్ముడు కావడంతో సరికొత్త చేర్పులతో సెకండ్ ఎడిషన్ లాంచ్ చేశారు. 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' బుక్ సెకండ్ ఎడిషన్ తీసుకొచ్చారు. దీనిని మెగాస్టార్ చిరంజీవి లాంచ్ చేశారు. మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' బుక్ చూసిన చిరంజీవి ఆసక్తి కనబరిచారు. తాను పుస్తకం చదువుతానని తెలిపారు. తెలుగులో ఇటువంటి పుస్తకం తీసుకు రావడం అభినందనీయం అని ప్రశంసించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ... 'హిచ్ కాక్ సినిమాలు కొన్నిటిని నేను కాలేజీ చదువుతున్న రోజుల్లో చూశాను. ప్రసిద్ధ నవలా రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తి ఈ పుస్తకానికి ముందుమాట రాయడంతో పాటు ఆయన కెరీర్ లో తొలిసారి ఒక పుస్తకాన్ని ప్రశంసిస్తూ పాడ్ కాస్ట్ విడుదల చేశారు. అలాగే సంచలన దర్శకులు రామ్ గోపాల్ వర్మ కూడా ముందుమాట రాశారు.






## ఓటీటీకి ముందే టీవిల్లో సక్రాంతికి వస్తున్నాం

విక్టరీ వెంకటేష్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాఓటిటికి ముందే టీవీలో ప్రేక్షకులను అలరించనుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించారు. ఈ సంక్రాంతి పండుగకు ప్రేక్షకుల ముందుకు వచ్చిన బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఓటీటీ లవర్స్‌కి షాక్ ఇస్తూ.. ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సినిమాను ఓటీటీ కంటే ముందుగా టీవీలో టెలికాస్ట్ చేయబోతున్నట్లు ప్రకటించింది. మార్చి 1 సాయంత్రం 6 గంటలకు జీతెలుగులో ఈ సినిమా ప్రీమియర్ కాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడిరచింది. మరోవైపు ఈ చిత్రం ఓటీటీ తేదీ మరింత ఆలస్యం కాబోతున్నట్లు తెలుస్తుంది.



# అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

- అగ్ని ప్రమాద బాధిత మూడు కుటుంబాలకు 10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేత
- ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ
- ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

**పెంబి, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**
మండలంలోని రాయదారి గ్రామంలో ఇటీవల సంభవించిన విద్యుత్ ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను శనివారం ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఘాతంలో ఇండ్లు దగ్ధమైన బాధిత కుటుంబాల ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా తనవంతుగా 3 కుటుంబాలకు 10 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. విద్యుత్ ఘాతంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అన్ని విధాలుగా అందుకుంటామని భరోసా కల్పించారు. అనంతరం కోరుకంటి తండా గ్రామస్తులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కారిస్తానని తెలిపారు. తదనంతరం



నాగపూర్ గ్రామానికి చెందిన పెద్ద మైసమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా 10వేల రూపాయల ఆర్థిక సహాయన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## దస్తురాబాద్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేసిన ఎమ్మెల్యే



**దస్తూరాబాద్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలో రాత్రి వేళలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం మండలంలోని పట్టభద్రులను కలసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ తోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఎన్నడూ లేని విధంగా యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తోందని తెలిపారు. పట్టభద్రుల తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీకి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్జీతో గెలిపించండి

- ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకై సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శనివారం ఖానాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పట్టభద్రులు ఎమ్మెల్సిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. అనంతరం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశమై, ఎమ్మెల్సి ఎన్నికలపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సి అభ్యర్థి నరేందర్ రెడ్డిను గెలిపించడానికి కార్యకర్తలంతా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కడెం మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేసిన ఎమ్మెల్యే

**కడెం, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పట్టభద్రుల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికిమొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి అతి కొద్దీ కాలంలో అనేక ఉద్యోగాలు ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గత పాలకులు ఉద్యోగులను చిన్న చూపిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సభా స్థలి మార్పు

## డీసీసీ అధ్యక్షులు శ్రీ హరిరావు

**నిర్మల్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**
పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 24న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్మల్‌కు రానున్న విషయం పాఠకులకు విదితమే. ఇదిలా ఉండగా సోమవారం మధ్యాహ్నం జరగనున్న ఈ ఎన్నికల ప్రచార సమావేశ స్థలిని నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ గ్రామం నుండి నిర్మల్‌లోని సాగర్ కన్వెన్షన్ హాల్‌కు మార్చినట్టు డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీ హరిరావు తెలిపారు. ఈ సమావేశంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు గ్రాడ్యుయేట్ల సంపూర్ణ మద్దతును కోరన్నున్నారని శ్రీహరి రావు చెప్పారు. ఈ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క హాజరుకానున్నారని ఆయన చెప్పారు. ఈ సమావేశానికి పట్టభద్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శ్రీహరి రావు పిలుపునిచ్చారు.

# యూటర్న్ తీసుకున్న కోనేరు కోనప్ప

## కాంగ్రెస్‌లోనే ఉన్నా..! కోనేరు కోనప్ప

**నిర్మల్, ఫిబ్రవరి 22 (ప్రభాత సమాచారం)**
రెండు రోజులుగా సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాంగ్రెస్ ను వీడుతున్నట్లు సోషల్ మీడియా కోడై కూసింది. స్వయానా కోనప్ప సైతం పార్టీ వీడనున్నట్లు ప్రకటించినట్లు సోషల్ మీడియాలో చూశాం. ఏం మాయ జరిగిందో.. ఏమో కానీ మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట శనివారం ప్రత్యక్షమయ్యారు. తాను కాంగ్రెస్ లోనే ఉంటా అంటూ ప్రకటించారు. పై పెచ్చు తాను కాంగ్రెస్ నుండి వెళ్లిపోతున్నట్లు వచ్చిన వార్తలు బీఆర్ఎస్ పార్టీ కల్పితాలేనని కొట్టిపారేశారు . అంతే కాకుండా తన నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోరుతూ సిఎం రేవంత్ రెడ్డికి మెమోరాండం సమర్పించడం కొసమెరుపు . సిఎంను కలుసుకున్న ఘడియలో పిసిసి అధ్యక్షుడు మహేశ్ గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి , బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిలు ఉన్నారు.

